క్లుప్తంగా

అల్పాహారం పంపిణీ



అల్పాహారం అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నల్లగొండ టౌన్ : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగుల సహాయకులకు ఆదివారం లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ నేతి రఘుపతి పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ ప్రసాద్, సతీష్‌కుమార్, జి.లింగయ్య, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, ఆదిరెడ్డి, రామకృష్ణ, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

కనగల్ : మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఆదివారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం , గ్రామస్తులు బిందెలతో నీటిని తెచ్చి ధ్వజస్తంభానికి అభిషేకాలు నిర్వహించారు. నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ పగిళ్ల యాదయ్య, కమిటీ సభ్యులు తెలిపారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్ : ఈ నెల 27న భాస్కర్‌టాకీస్ సెంటర్‌లో నిర్వహించే జన చైతన్య యాత్ర సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీనగర్‌కాలనీలో యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుజిత్, లక్ష్మి, దుర్గాప్రసాద్, సౌమ్య, మహేష్, శివ పాల్గొన్నారు.

నేడు చిట్యాలకు ప్రజా చైతన్య యాత్ర

చిట్యాల : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానలను నిరసిస్తూ సీపీఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం సాయంత్రం చిట్యాలకు చేరుకుంటుందని పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాలలో బహిరంగసభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఏప్రిల్ 8న సమ్మేళనం

నల్లగొండ టౌన్ : బీసీ జర్నలిస్టులను సంఘటితం చేసి బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న హైదరాబాద్‌లో సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు తెలిపారు. ఆది వారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని బీసీ జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివచ్చి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ జర్నలిస్టుల కమిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా కట్టా సుధాకర్‌ను ని యమించారు. ఈ కార్యక్రమంలో నాగ పరి మళ, జె.కృష్ణ, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాము, అంజయ్య, లింగస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కనగల్ : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కనగల్ ఎస్‌ఐ నాగేష్ తెలిపారు. బోయినపల్లి వాగు నుంచి ఇదే గ్రామానికి చెందిన కారింగు సాయితేజ, సింగం నాగరాజు, భిక్షాల నాగేష్‌లు ఆదివారం నల్లగొండ పట్టణానికి ఇసుక అక్రమంగా తరలిస్తుండగా దర్వేశిపురం వద్ద పట్టుకున్నామన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

కట్టంగూర్ : మండలంలోని బొల్లేపల్లి జీపీ పరిధి పెరిందేవిగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి సర్పంచ్ మేక రేణుక ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు నాగలక్ష్మి, వార్డు సభ్యులు బొల్లెద్దు నర్సింహ, రేకల సైదులు, గాదరి జానయ్య, ఉబ్బని రామస్వామి, అంగన్‌వాడీ టీచర్ అనిత, పీఎస్ హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉబ్బని సైదులు, బుచ్చయ్య, శంకర్, చిరంజీవి ఉన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన నాయకులు

నల్లగొండ : జిల్లా కేంద్రానికి విచ్చేసిన బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కడియం శ్రీహరిని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ, ఎంబీసీ, ఎస్సీ సంఘాల నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, నాంపల్లి శ్రీను, గుండాల మల్లేష్, నర్సింహ, చెన్నయ్య, శంకర్, సతీష్, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం : మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జానపాటి లింగమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. లింగమ్మ అంత్యక్రియల కోసం గ్రామానికి చెంది చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎంగలి రామకృష్ణ రూ.10 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునితరామచంద్ర, మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి శ్రీనివాసులు, శ్రీరాములు, అంబటి రమేశ్, బీనబోయిన లక్ష్మయ్య, కాంచాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న గ్రామాల రూపురేఖలు

- కనగల్ మండలంలో చురుగ్గా సాగుతున్న సీసీ రోడ్ల పనులు
- సుందరవనంగా వీధులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



పర్వతగిరిలో నూతనంగా వేసిన సీసీ రోడ్డు



బుడుమర్లపల్లిలో..

కనగల్ : గ్రామాల్లో గుంతలమయంగా ఉన్న మట్టి రోడ్లకు మోక్షం కలిగింది. వర్షం వచ్చినప్పుడు చిత్తడిగా ఉండే రోడ్లు నేడు సీసీ రోడ్ల నిర్మాణంతో అందంగా మారాయి. కనగల్ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా.. ఏ వీధికి వెళ్లినా సీసీ రోడ్లే దర్శనమిస్తున్నాయి. నల్లగొండ జిల్లాలో కనగల్ మండలానికి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భారీగా నిధులు వచ్చినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

రూ.19.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల పనులు..

కనగల్ మండలవ్యాప్తంగా ఉన్న 31 గ్రామాల్లో రూ.12,80 కోట్ల ఈజీఎస్ నిధులు, రూ.6,50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే 70 నుంచి 80 శాతం మేర సీసీ రోడ్ల పనులు పూర్తయినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి రూ.25 లక్షల నుంచి రూ.కోటి వరకు నిధులు మంజూరు కావడం విశేషం. మార్చి నెలాఖరు వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యం ఉండడంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు నాణ్యతాప్రమాణాలతో చేపట్టాలని కోరుతున్నారు.

ప్రతి వీధిలో సీసీ రోడ్లు వేశాం



గతంలో మా గ్రామానికి రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడేవారు. నేడు ప్రతి వీధిలో సీసీ రోడ్లు వేశాం. నేను సర్పంచ్ అయ్యాక మా గ్రామానికి కోటికి పైగా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా.

– బండమీది రాము, సర్పంచ్ మార్తినేనిగూడెం

మట్టి అంటకుండా ఇంట్లోకి వెళ్తున్నాం



గతంలో ఏ వీధికెళ్లినా గుంతలు, చిత్తడి రోడ్లే కనిపించేవి. నేడు ప్రతి వీధి సీసీ రోడ్లమయం అయ్యింది. మట్టి అంటకుండా ఇంట్లోకి వెళ్తున్నాం. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్లు వేస్తే ఇంకా బాగుంటుంది.

– చిట్టిమళ్ల కోటయ్య చెట్లచెన్నారం

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ఆర్థిక సంవత్సరం పూర్తి కావొస్తున్నందున రోడ్లకు వచ్చిన నిధులు వెనక్కి వెళ్లకుండా ఉండాలంటే వెంటనే పనులు పూర్తిచేయాలి. పనులు పూర్తిచేసేందుకు సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలి. రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

– శ్రీనివాస్, పీఆర్‌ఏఈ

ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో సోమవారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎంపీపీ కరీంపాష కోరారు. ఆదివారం మండల పరిధిలోని జి యడవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ ఆత్మీయ సమావేశానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా పరిశీలకుడు కడియం శ్రీహరి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు హాజరు కానున్నట్లు తెలిపారు. జి.యడవల్లి, రామచంద్రపురం, పానుగోడు, రేగట్టె, శాబ్దుల్లాపురం, పగిడిమర్రి, దోరెపల్లి, వేమిరెడ్డిగూడెం, లింగాలగూడెం, బోయినపల్లి, బుడుమర్లపల్లి, బచ్చన్నగూడెం, మార్తినేనిగూడెం, లచ్చుగూడెం, తుర్కపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ దోటి శ్రీనివాస్, మత్స్యశాఖ చైర్మన్ భార్గవ్, కడారి కృష్ణయ్య, పులకరం మారయ్య, జగత్, జెన్నయ్య, భూపాతిలు పాల్గొన్నారు.

అవినీతి పాలకులను గద్దె దించాలి



ప్రచారం చేస్తున్న కొండేటి మల్లయ్య తదితరులు

కేతేపల్లి : కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని, కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న అవినీతి ప్రభుత్వాలను గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. హాత్ సేహాత్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని గుడివాడ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి, నిరంకుశ పాలన కొనసాగిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్‌కే.లతీఫ్, ఎ.జగన్నాథం, రాచకొండ లింగయ్య, గాజుల ప్రభాకర్, బడుగుల శేఖర్, రాచకొండ లింగయ్య, ఎ.జగన్నాథం, ఆవుల వేణు, దస్తగిరి, వేములకొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

నల్లగొండ రూరల్ : టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని టీడీపీ నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ ఎల్వీ యాదవ్ అన్నారు. ఆదివారం నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుండు వెంకటేశ్వర్లు, రఫిక్, సిద్దిక్, క్రాంతికుమార్, పరమేష్, సైదులు, తిరుపతయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తేవాలి

నకిరేకల్ : టీడీపీకి రాష్ట్రంలో పూర్వ వైభవం వచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పార్టీ భువనగిరి పార్లమెంట్ పరిశీలకులు టి.జీవన్, అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన టీడీపీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటింటికీ టీడీపీ కిట్లను అందజేసి కరపత్రాలను ఆవిష్కరించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్‌రెడ్డి, నక్క రాంబానేష్‌ముదిరాజ్, పట్టణ, మండల అధ్యక్షులు పసుపులేటి కృష్ణారెడ్డి, బందారపు శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ ధర్మభిక్షంకు ఘన నివాళి



చండూరు : బంగారిగడ్డ గ్రామంలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్యాల : నివాళులర్పిస్తున్న నాయకులు

చండూరు : మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ భిక్షం 12వ వర్ధంతిని ఆదివారం చండూర్ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, గీతపనివారాల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య, కర్నాటి వెంకటేశం, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడె బరిగెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

చండూరు(గట్టుప్పల) : మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో గౌడ యువజన సంఘం మండల అధ్యక్షుడు పెద్దగాని రాఘవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మభిక్షం చిత్రపటానికి రాఘవేంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. మాదగాని సత్తయ్య, కర్నాటి అబ్బయ్య, భీమగాని మల్లేశం, గోపాల్, బండారు శ్రీరాములు, యాదయ్య, అంజయ్య, సత్తయ్య, శివ, దశరథ, వంశీ, నర్సింహ పాల్గొన్నారు.

మునుగోడు : ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా మునుగోడు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రంగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, గురుమూర్తి, ముత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : గీతపనివారల సంఘం వ్యవస్థాపకుడు మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని చిట్యాలలో సీపీఐ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి గీతపనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులుగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్.కె.షరీఫ్, మేకల భిక్షం పాల్గొన్నారు.

మర్రిగూడ : ధర్మభిక్షం 12వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల నిరంజన్‌గౌడ్, క్లోం యాదిరెడ్డి, కేశవులు, రామలింగాచారి, కృష్ణయ్య, వెంకటయ్య, అంజయ్య, యాదయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం, కొనపూరి రాములుకు నివాళి

నల్లగొండ రూరల్ : ఎంపీ ధర్మభిక్షం, కొనపూరి రాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం బీసీ విద్యార్థి సంఘం కార్యాలయంలో వారి చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీవీవీ జిల్లా అధ్యక్షుడు పందుల సైదులుగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దగౌడ్, నర్సింగ్ మురళిగౌడ్, కారింగ్ నరేష్ గౌడ్, చెనగోని నగేష్, విజయ్, మహేష్, హరికృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శాలిగౌరారం : అత్యంత పురాతన ఆలయంగా పేరుగాంచిన శాలిగౌరారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పంచమి రోజున ప్రారంభమై చైత్రశుద్ధ పౌర్ణమి వరకు 11 రోజుల పాటూ అంగరంగ వైభవంగా ఉత్సవాలు కొనసాగుతాయి.

ఆలయానికి 500 సంవత్సరాల చరిత్ర

మండల కేంద్రంలోని శాలిగౌరారం ప్రాజెక్టు వద్ద ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 500 సంవత్సరాల చరిత్ర ఉంది. గ్రామానికి చెందిన శ్రీమాన్ శేషం బుచ్చివెంకటాచార్యులకు స్వప్న సాక్షాత్కారంగా మూడు చింతచెట్ల మధ్య శిలామూర్తిగా శ్రీరామచంద్రమూర్తి వెలిసినట్లు ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తుంది. అందులో రెండు చింతచెట్లు కూలిపోగా నేటికి ఒక చింతచెట్టు ఆలయ చరిత్రకు సజీవ సాక్ష్యంగా ఉంది. 500 ఏళ్లు గడిచినా నేటికి ఆ చింతచెట్టు పూతపూసి ఫలాలను అందించడం గమనార్హం.

మీసాల రాముడిగా శ్రీరామచంద్రుడు

శ్రీరామచంద్రుడి విగ్రహాలకు సాధారణంగా మీసాలు ఉండవు. కానీ శాలిగౌరారంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామచంద్రుడి విగ్రహానికి(మూలవిరాట్) మాత్రం మీసాలు ఉండడం విశేషం. అదేవిధంగా శ్రీవైష్ణవ దివ్యక్షేత్రాల్లో తిరువళ్ళికేని(చెన్నై) పార్థసారథి పెరుమాళ్‌గా పూజలందుకుంటున్న శ్రీకృష్ణుడికి అక్కడ మీసాలు ఉండడం గమనార్హం.

ఏప్రిల్ 5 వరకు బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారంలోని శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 వరకు కొనసాగనున్నాయి. ఈ నెల 27న సోమవారం భగవదారాధన, బాలభోగం, ప్రబంధ సేవాకాలం, ఆరాధన ఆరగింపు, 28న మంగళవారం కుంకుమార్చన, శ్రీగోదారంగమన్నార్ అష్టోత్తరశతనామ పూజ, పరమపదోత్సవం, 29న బుధవారం అగ్నిప్రతిష్ట, నిత్య హోమం, 30న గురువారం ధ్వజారోహణం, గరుడ ముద్ద, నిత్యహోమం, బలిహరణం, దేవతాహ్వానం , రాత్రి ఎదుర్కోళ్లు, రాత్రి 10.30 గంటలకు శ్రీసీతారామచంద్రస్వామివారి కల్యాణోత్సవం, 31న శుక్రవారం నిత్యహోమం, హనుమదోత్సవం, ఏప్రిల్ 1న శనివారం బలిహరణం, పొన్నసేవ, 2న ఆదివారం గరుడసేవ, 3న సోమవారం పూర్ణాహుతి, రాత్రి దోపోత్సవం, 4న మంగళవారం సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, ఏకాంత సేవలు, 5న బుధవారం బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారు.

నిలిచిన బొడ్రాయి ప్రతిష్ఠాపన ముహూర్త కార్యక్రమం



దేశగురువుతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు

శాలిగౌరారం : మండలంలోని రామాంజాపురం గ్రామంలో ఆదివారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన ముహూర్తం ఖరారు కార్యక్రమం వర్గ పోరుతో వాయిదా పడింది. వివరాలు.. రామాంజపురంలో 13 మందితో బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా సేకరించిన రూ. 13 లక్షలను కమిటీ పేరిట బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు. బొడ్రాయి గ్రామానికి చివరనగా ఉండడంతో గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద నూతనంగా ప్రతిష్ఠించేందుకు కొంతమంది నిర్ణయించారు. కానీ ప్రస్తుతం ఉన్న బొడ్రాయి వద్దనే నూతనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన చేయాలని మరికొంతమంది నిర్ణయించారు. ఈక్రమంలో ఒక వర్గం సూచనతో ఆదివారం దేశగురువు వచ్చి పాత బొడ్రాయి వద్దనే నూతన బొడ్రాయి ఏర్పాటు చేసేందుకు ముగ్గుపోసే కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టారు. విషయం తెలుసుకున్న మరోవర్గం పూజా కార్యక్రమం వద్దకు చేరుకొని పూజారితో వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామంలోని రెండువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదంతోపాటూ స్వల్పంగా తోపులాట జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపుచేశారు. పరిస్థితి గమనించిన పూజారి అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం గ్రామస్తులు వెళ్లిపోయారు.

నూతన కమిటీ ఎన్నిక

శాలిగౌరారం : మండలంలోని పెర్కకొండారం గ్రామంలో మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండెబోయిన రాజు, ఉపాధ్యక్షుడిగా పోతుల ప్రవీణ్, కార్యదర్శిగా గుండెబోయిన అజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా నక్క మహేశ్, గుండెబోయిన సత్యనారాయణ, బైరు సైదులు, అరిగె అంజయ్య, గుండెబోయిన కృష్ణంరాజు, బిల్లకంటి నాగరాజులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి స్థానిక సర్పంచ్ మాచర్ల మైసమ్మ, ఎన్నికల అధికారి ఎండీ.అయూబ్ నియామక పత్రాలు అందజేశారు. నూతన కార్యవర్గాన్ని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లెట్లపల్లి వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు అభినందించారు.



నియామక పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ మైసమ్మ, ఎన్నికల అధికారి అయూబ్

బస్సు సర్వీసును పొడిగించరూ..

మునుగోడు : కరోనా కంటే ముందు దాదాపు 15 ఏళ్లు మునుగోడు నుంచి చౌటుప్పల్‌కు ఆర్టీసీ వారు ఉదయం 5 గంటలకే బస్సు సర్వీసును నడిపించే వారు. ఆ బస్సు రాత్రి 8 గంటల 30 నిమిషాలకు నల్లగొండ డిపో నుంచి బయలుదేరి రాత్రి మునుగోడులోనే నైట్‌హాల్ట్ చేసి ఉదయాన్నే చౌటుప్పల్‌కు వెళ్లేది. కరోనా సమయంలో ఆ బస్సును రద్దు చేశారు. ఇప్పటివరకు తిరిగి ఆ బస్సు సర్వీసును పునరుద్ధరించలేదు. నల్లగొండ నుంచి మొదటి బస్సు మునుగోడుకు ఉదయం 6గంటల 30 నిమిషాలకు వస్తుండడంతో ప్రయాణికులు ఉదయాన్నే చౌటుప్పల్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ డిపో బస్సు రాత్రి నైట్‌హాల్ట్ కొంపల్లిలో చేసి తిరిగి ఉదయం 5 గంటలకు హైదరాబాద్ వెళుతోంది. ఆ బస్సు కొంపల్లి నుంచి కేవలం 7 కిలోమీటర్ల దూరం ఉన్న మునుగోడు వరకు పొడిగించాలని మునుగోడు మండల ప్రజలు కోరుతున్నారు. బస్సు సర్వీసును పొడిగించినట్లయితే రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి మునుగోడుకు, తిరిగి తెల్లవారుజామున హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లే ప్రయాణికులకు ఎంతో మేలు కలుగుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్‌టీసీ అధికారులు స్పందించి కొంపల్లి గ్రామం వరకు వస్తున్న బస్సును మునుగోడు మండల కేంద్రం వరకు పొడిగించాలని మునుగోడు మండలంలోని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కనగల్ : జి. యడవల్లిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



కేతేపల్లి : చెర్కుపల్లిలో..

కేతేపల్లి : మండలంలోని చెర్కుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996–97 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. మధ్యాహ్న భోజనాల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కె.వీరభద్రయ్య, రూప, త్యాగరాజు, కిశోర్, ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదువుకున్న విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పర్సనబోయిన సూరయ్య, చినపాక శ్రీను, గౌని వెంకన్న, పి వెంకటేశ్వర్లు, జి కర్ణాకర్, కేసాని కవిత, పోలోజు వెంకటాచారి, కొప్పుల నర్సిరెడ్డి, ఎన్నజాగల్‌రెడ్డి, సీహెచ్ విమలమ్మ, శోభారాణి, సుదర్శన్, సంగెపు శ్రీను, సలీమా బేగం, వనజ తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి సతీమణి పద్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బండపాలెం చేరిన సీతారామచంద్రుల విగ్రహాలు



కేతేపల్లి : ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న బండపాలెం గ్రామస్తులు

కేతేపల్లి : శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 28 నుంచి నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామం నుంచి సీతారామచంద్రుల విగ్రహాలను ఆదివారం కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామానికి తీసుకువచ్చారు. ప్రతిఏటా బండపాలెం గ్రామంలో గల గుట్టపై నిర్వహించే శ్రీసీతారామచంద్రుల కల్యాణం సందర్భంగా ఉత్సవ విగ్రహాలను చందుపట్ల నుంచి తీసుకురావడం ఆనవాయితీ. ఈసందర్భంగా మహిళలు దేవతామూర్తులకు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికి నీళ్లారబోశారు. విగ్రహాలను స్థానిక గుట్టపై గల ఆలయంలోకి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారం మీనారెడ్డి, సర్పంచ్ వంగూరి జయమ్మప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చందుపట్ల నుంచి బండపాలెం వరకు..

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో డప్పుచప్పుళ్లు, కోలాటం ప్రదర్శనతో కేతేపల్లి మండల బండపాలెం గుట్టపైకి తీసుకెళ్లారు. అక్కడ వారం రోజులపాటు శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహించి కల్యాణం తరువాత తిరిగి చందుపట్లకు చేరుస్తారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ఆలయ చైర్మన్లు మేడవరపు కిషన్‌రావు, మారం మీనారెడ్డి, ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీవెంకన్న, నాయకులు వెంకటేషం, దోసపాటి వెంకటనారాయణ, యానాల శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, వడ్డెబోయిన యాదగిరి, మంగినపల్లి వెంకటయ్య, గంగుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



చిట్యాల : నగదు అందజేస్తున్న స్నేహితులు

నకిరేకల్ : పట్టణానికి చెందిన నడికుడి రవికుమార్ గతనెల బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందాడు. రవికుమార్ గుండె, మూత్రపిండాలు కాలేయం, కళ్లను దానం జీవన్‌దాన్‌కి అమర్చారు. ఆదివారం రవికుమార్ కుటుంబానికి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరంజని పాఠశాలకు చెందిన 2000–01 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ రవికుమార్ మిత్రులు రూ.40 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బి.నరేష్, దయాకర్, సీహెచ్ రామలింగయ్య, నరేష్, ప్రవీణ్, కరుణాకర్, సంతోష్ పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి మల్లేష్ ఈ నెల 18వ తేదీన రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి చికిత్స పొందుతున్నాడు. దీంతో అతడి వైద్య ఖర్చులకుగాను అతడితో కలిసి చదువుకున్న ఆ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ 2003–04 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు రూ.27,500 సేకరించి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురం రాము, ఆర్.శ్రీనివాస్, లింగస్వామి, సైదులు, సత్యనారాయణ, అరుణ్‌కుమార్, శ్రావణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం



మాట్లాడుతున్న సంగం రామకృష్ణ

నల్లగొండ టూటౌన్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో సంఘమిత్ర కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముందంజలో ఉందని ఆ బ్యాంక్ ఫౌండర్ అండ్ చైర్మన్ సంగం రామకృష్ణ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బ్యాంక్ 49వ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 1097 మంది ఖాతాదారులతో రూ.131.06 లక్షల వాటాధనం కలిగి ఉందని, 3039 మంది నుంచి రూ.75.76 కోట్ల డిపాజిట్లు సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్లు ఎం.వి. రాఘవరావు, పల్లాటి శైలజ, డైరెక్టర్లు పి. చక్రపాణి, పి. చండికేశ్వర్, వి. సుగుణ, జి. వెంకటేశ్వర్లు, ఎం. వెంకట్‌రెడ్డి, వై. శ్రీనివాసరావు, సీతఊట నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.